

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి జోగులాంబ గద్వాల నారాయణపేట





బుధవారం, డిసెంబర్ 31, 2025 పేజీలు: 8


## మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా

# నాఖాబంది

- అక్రమ రవాణా, మత్తు పదార్థాలపై కఠిన నిఘా
- శాంతి భద్రతల కోసం సమన్వయంతో చర్యలు పత్రాలు లేని వాహనాలు స్వాధీనం





**మహబూబ్‌నగర్ డిసెంబర్ 30**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాల నిరోధక చర్యల భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు మంగళ వారం సాయంత్రం నుండి అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత స్థాయిలో నాఖాబంది చేపట్టారు. ఈ నాఖాబందిలో భాగంగా అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు అక్రమ రవాణా, మత్తు పదార్థాలు, అక్రమ

-మిగతా 2లో..



## ఎరువుల పంపిణీలో అలసత్వం వహిస్తే

# చర్యలు..!

యూరియాను ఒకే దగ్గర నిలువ చేయడంపై కలెక్టర్ ఆగ్రహం



2లో

## విద్యార్థులు ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల డిసెంబర్ 30**
**(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులు ప్రభుత్వం అందించే ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకునేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పాఠశాలల విద్యార్థులకు అందించే ప్రీమేట్రిక్ స్కాలర్షిప్ అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో ఐదవ తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న ఎస్సీ,ఎస్టీ విద్యార్థులతో పాటు

-మిగతా 2లో..

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో

# జరుపుకోవాలి

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి**
**డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

నూతన సంవత్సర వేడుకలు నారాయణపేట జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన

-మిగతా 2లో..



## మందు బాబులపై

# పోలీసుల కన్ను

- మద్యం మత్తులో వాహనం నడిపితే కేసు, జైలు
- జిల్లా అంతటా ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డ్రైవ్‌లు
- రెండు రోజుల నుంచే ముమ్మరంగా..
- నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా చర్యలు





2లో

## ఎరువుల పంపిణీలో అలసత్వం వహిస్తే

# చర్యలు..!

నాగర్ కర్నూల్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని, ప్రాథమిక వ్యవసాయ కేంద్రం, యూరియా లభ్యత, సరఫరాను పర్యవేక్షిస్తున్నారు, యూరియా కొరత లేకుండా రైతులందరికీ అందేలా చూడాలని, అవసరమైతే ఉదయం 6 గంటల నుంచే అమ్మకాలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు, కృత్రిమ కొరత సృష్టించవద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, రైతుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సరఫరాలో జాప్యం చేయకుండా చూడాలని, ఎక్కడ యూరియా సమస్య తలెత్తకుండా,ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా నిలువలనునమోదు చేయాలని, రైతులకు అవసరమైన యూరియా సరఫరాను అందించేందుకు అధికారులు అధికారులు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెద్దకొత్తపల్లి వ్యవసాయ కేంద్రంలో యూరియాను ఒకే దగ్గర డంపు చేయడంపై సంబంధిత అధికారులపై కలెక్టర్ ఆగ్రహం చేశారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల్లో గ్రామాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి



ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూనిట్‌పై కేసులు నమోదు
చేయాలన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు రోజువారీగా రైతుల యూరియా కొనుగోలులకు ప్రాధాన్యత అనుగుణంగా,కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను తనిఖీ చేయాలని తనిఖీ చేయాలని మండల వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట పెద్దకొత్తపల్లి తాహసిల్దార్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

## మందు బాబులపై

# పోలీసుల కన్ను

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 30. (ప్రజాజ్యోతి)**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా ఉండేందుకు జిల్లా పోలీస్ యంత్రాం గం అప్రమత్తమైంది. రెండు రోజుల నుంచే తనిఖీలను ముమ్మరంగా చేపట్టిన పోలీసులు ఈ నెల 31 రోజు రాత్రి మొదలు
తెల్లవారుజా ము వరకు నిరంతర పర్యవేక్షణ చేయనున్నా రు. ప్రధానంగా యువత మద్యం మత్తులో ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, ఇతర వా హనాలు నడిపి ప్రమాదాల బారిన పడకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవహారం శృతి మించితే కేసు నమోదుచేసేందుకు పోలీసులు నిర్ణయించారు. నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో కొందరు యువకులు మద్యంతో పాటు గంజాయి, డ్రగ్స్ తీసుకొని అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం ఉండటంతో దీన్ని అడ్డుకునేందుకు పోలీసులు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నారు.
బహిరంగ ప్రదేశాల్లో మద్యం పార్టీలు, డీజేలు నిషేధం..

**జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుక ల సందర్భంగా ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో..**

మద్యంతో పార్టీలు చేసుకోవడాన్ని, డీజేల వినియోగంపైనా పోలీసులు నిషేధం విధించారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతూ తప్పటడగులు వేస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా కూడా గుర్తించి అదుపులోకి తీసుకునేలా పోలీసులు ఏర్పాట్లు చేశారు. 31న జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో తనిఖీలు నిర్వహించేలా పోలీసులు ప్రణాళిక రూపొందించారు. . నూతన సంవత్సరం వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలే తప్ప రోడ్లపైకి వచ్చి

న్యూసెన్స్ చేయవద్దని, దీన్ని అతిక్రమిస్తే కేసులు నమోదుచేసి చట్టపర చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు. కొంతమంది యువకులు ద్విచక్రవాహనాల సైలెన్సర్లు మార్చడం, లేదా తొలగించి రోడ్లపై తిరుగుతున్న విషయాన్ని పోలీసులు గమనించిన వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 30 నుంచే 31వ తేదీ, జనవరి 1వ తేదీ తెల్లవారుజాము వరకు తనిఖీలు, నిఘా మరింత పెంచనున్నారు.

అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆపరేషన్ చబూత్రా

జిల్లాలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఆపరేషన్ చబూత్రా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. రద్దీ, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రహదారులపై హంగామ చేయవద్దని, బహిరంగ ప్రదేశాల్లో పార్టీలు, మద్యం సేవించడం, డీజే కార్యక్రమానికి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనం పట్టుబడితే సీజ్ చేసి రూ.10వేల జరిమానా, ఆరునెలల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డ్రైవ్‌లు..

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా పోలీసశాఖ పలు సూచనలు జారీ చేసింది. మద్యం తాగి న వ్యక్తులు ఇంటికే పరిమితమై, వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, వాహనాలతో రోడ్లపైకి వచ్చి డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశా రు. సమస్యాత్మక, రద్దీ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. పత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. రెండేళ్లుగా డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు. డ్రగ్స్ సరఫరాదారులతో పాటు వినియోగదారుల జాబితాను సిద్ధం చేశారు. ఆకతాయిలు ప్రజలకు ఆటంకాలు కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని పోలీసు అధికారులు స్పష్టంగా ఆదేశాలు జారీచేశారు.

## మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా

# నాఖాబంది

ఆయుధాలు, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలు, 6 కార్లు, 12 ఆటోలు గుర్తించగా, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు తరలించి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.
జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ
“జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా ఉంచడం, నేరాలకు అడ్డుకట్ట వేయడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవు. అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని” కోరారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి నాఖాబంది తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## నూతన సంవత్సర వేడుకలు

## ప్రశాంత వాతావరణంలో

# జరుపుకోవాలి

వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందన్నారు.

## విద్యార్థులు ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలి

9,10 వ తరగతులు చదువుతున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు కూడా ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎస్సీ విద్యార్థులు 2617 మంది దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉండగా ప్రస్తుతం 1196 మంది,1819 మంది బీసీ విద్యార్థులకు గాను 859 మంది మాత్రమే ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. అర్హులైన విద్యార్థులందరూ ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేలా సంబంధిత పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన రెవెన్యూ అధికారులు ఇచ్చేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. ఆయా మండలాల విద్యాధికారులు తమ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడినీ నోడల్ అధికారిగా నియమించి విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేలా బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు బ్యాంకు లేదా పోస్టల్ ఖాతాలు త్వరితగతిన పొందేలా సంబంధిత అధికారులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని నుషిత,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు,ఆయా మండలాల విద్యాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వందర్ గుట్ట తండా సర్పంచ్





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 30( ప్రజా జ్యోతి)**
గతవారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ రేణుక బాలు నాయక్, నారాయణపేట మండలం వందర్ గుట్ట తండా ,సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇండిపెండెంట్గా నిలబడ్డ రేణుక బాలు నాయక్ ఎన్నికల సందర్భంగా గ్రామంలో నీ ఆడపిల్లలు కాన్పు అయితే ఆడపిల్ల పుడితే 2000 చొప్పున, మగపిల్లాడు పుడితే 1000 రూపాయలు చొప్పున ఇస్తానని ఎన్నికల సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది, అనుకున్నట్టుగానే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో, రేణుక బాలు నాయక్ విజయం సాధించడం జరిగింది, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, వదర్ కుంట తండా గ్రామానికి చెందిన సంగీత %ష%బాలు ఈరోజు నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ జరిగింది, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆపక్ పల్లి దగ్గర ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, రేణుక బాలు నాయక్ దంపతులకు బాబు జన్మించడం జరిగింది , విషయం తెలుసుకున్న, సర్పంచ్ రేణుక బాలు నాయక్ , సంగీత బాలు నాయక్,దంపతులకు 1000 రూపాయల నగదును అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ప్రజలు సర్పంచ్ రేణుక బాలునాయక్ ఇచ్చిన మాట ప్రకారం నిలబడ్డందుకు, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, భవిష్యత్తులో ఇలాగే సర్పంచిగా కొనసాగాలని గ్రామాన్ని అభివృద్ధి దిశ వైపు పయనించాలని, వారిని కోరారు అలాగే గ్రామ ప్రజలు యువత, సర్పంచును ప్రత్యేకంగా అభినందిస్తున్నారు గెలిచిన తర్వాత మాట తప్పే నాయకులు ఉన్న ఈ రోజుల్లో చెప్పిన మాట ప్రకారం మాట ఇచ్చిన నిలబెట్టుకున్నందుకు సర్పంచుకు అభినందిస్తున్నారు గ్రామ ప్రజలు, యువత, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్, గ్రామ యువకులు, గణేష్ నాయక్, చంద్య నాయక్, నరసింహ నాయక్ బలరాం నాయక్, వంగూరు నాయకులు పాల్గొన్నారు

# ఖాజీపూర్ గ్రామంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు







**అవగాహన సదస్సులో పాల్గొన్న ఆర్ఐ,ఏఎస్ఐ**

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్30:**
నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో పౌర హక్కుల గురించి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ అమరేందర్,ఏఎస్ఐ ఉస్మాన్ అన్నారు.మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో మంగళవారం పౌర హక్కుల అవగాహన సదస్సు నిర్వహించి గ్రామ ప్రజలకు అంటరానితనం,రెండు గ్లాసుల పద్దతి,దేవాలయ ప్రవేశం గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ యం.సాయప్ప మాట్లాడుతూ,పౌరుల హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు తీసుకుని హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు.రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అమరేందర్,ఏఎస్ఐ ఉస్మాన్,ఉపసర్పంచ్,వార్డు మెంబర్ గోవిందు,సి.చంద్రప్ప,వీరారెడ్డి,కుమార్ స్వామి,ఖాజా,కృష్ణ,ఇతర వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పూడూరు గ్రామ సర్పంచ్ నీ సన్మానించిన డాక్టర్ ప్రేమ్ కుమార్

**సర్పంచ్‌లు గ్రామాలను ప్రగతి పథంలో నడిపించండీ**

గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 30:గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లు అందరూ గ్రామ అభివృద్ధి కి పాటుపడాలని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.మంగళవారం రోజున పూడూరు గ్రామ సర్పంచ్ బుజ్జన్న ను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..పూడూరు గ్రామ ప్రజలు నిన్ను భారీ మెజార్టీతో గెలిపించడం జరిగింది కాబట్టి నీవు మీ గ్రామన్ని అన్ని విధాలుగా ప్రగతి పథంలో నడిపించి అభివృద్ధికి పాటు పడాలని గ్రామంలో విద్య, వైద్యం అభివృద్ధి పరచే విధంగా ముందుకు కొనసాగాలని గ్రామ సర్పంచ్ బుజ్జన్న ను కోరారు.

# కోదండాపూర్ నూతన ఎస్సైగా సబ్బిరెడ్డి తరుణ్ కుమార్ రెడ్డి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 30:**
జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం కోదండాపూర్ పోలీస్ స్టేషన్ నందు మంగళవారం రోజున నూతన ఎస్.ఐ గా సబ్బిరెడ్డి తరుణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.ఎస్సై మాట్లాడుతూ.. నేను ఈరోజు నుండి పోలీస్ స్టేషన్ కి వస్తున్న ప్రతి ఒక్కరికి రాజ్యాం గబద్ధంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని మాట్లాడడం జరిగింది.

# పెద్దదిన్నెలో త్రాగు నీరు పట్టుకొనే పరిస్థితి

**-పట్టించుకోని గ్రామ సెక్రటరీ అంటున గ్రామ ప్రజలు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 30:**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం పెద్దదీన్నే గ్రామంలో బిసి కాలనిలో మంచినీరు పట్టుకునే దగ్గర అపరిశుభ్రతగా ఉంది అపరిశుభ్రత వలన ప్రజలకు రోగాలు వచ్చేపరిస్తితి ఉంది. ఈవిధంగా ఉంటే కూడా గ్రామ సెక్రటరీ పట్టించుకోవడం లేదు కాబట్టి గ్రామ సెక్రటరీ మీదా పై అధికారులు చర్యలు తీసుకోవాలని మరియూ గ్రామంలో కొంతవరకు నీటికొరత ఉంది నీటికొరత సమస్యను తీర్చలంటూ గ్రామ ప్రజలు కోరారు.

# కృష్ణానది నుంచి ఇసుక రవాణా



**డిసెంబర్ 30/ప్రజా జ్యోతి/**
కృష్ణ: మండలంలోని ముడుమాల్ గ్రామంలో కృష్ణానది నుంచి గత మూడు రోజుల నుండి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఆ గ్రామ ప్రజలు మంగళవారం విలేకరులకు తెలియజేశారు. గ్రామంలోని కొందరు అక్రమార్కులు ట్రాక్టర్ల ద్వారా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. విషయంపై అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. గ్రామస్తులు.



# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రుచికరంగా వండి వడ్డన చేయాలి.

## -ఎన్.శంకర్,మండల విద్యాధికారి,



**సదాశివపేట డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):-**
మంగళవారం రోజున సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల సూరారం,ప్రాథమిక పాఠశాల నెంబర్-3 లను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.సూరారం ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే విధానం పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వారి ఆరోగ్యం, పోషణకు అత్యంత ముఖ్యమైనది,అందువల్ల మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తయారీ,వడ్డన చేసే విధానం తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు.వంట చేసే సిబ్బంది పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని,వంట ప్రారంభించే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలని, వంటగదిలో



పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని,బియ్యం, పప్పులు, కూరగాయలు, నూనె తదితర పదార్థాలు నాణ్యత కలిగినవిగా ఉండాలని, పాడైన లేదా గడువు ముగిసిన పదార్థాలను వినియోగించరాదని,
వంటకు, కూరగాయలు శుభ్రం చేయడానికి మంచినీటినే ఉపయోగించాలని, ఆహారం పూర్తిగా ఉడికేలా చూడాలని,వంటగది మరియు నిల్వ ప్రాంతాల్లో పురుగులు, ఈగలు, ఎలుకలు ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,
వండిన ఆహారాన్ని ఎక్కువసేపు ఉంచకుండా, సమయానికి విద్యార్థులకు అందించాలని,వంటగది వద్ద మంటలు, వేడి పాత్రల విషయంలో జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా చూడాలని,మధ్యాహ్న భోజన పథకం విజయవంతంగా అమలయ్యేందుకు సంబంధిత సిబ్బంది, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల నెంబర్-3లో విద్యార్థులు వారి వారి తరగతులకు చెందిన పాఠ్యాంశాలలో రూపొందించి టి.ఎల్.ఎం చాలా బాగుందని, వారిని అభినందించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు శివశంకర్,మంగ,టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి



## -మెనూ తప్పనిసరిగా పాటించాలని
## -దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఏటీడీఓ జి నాగరాజు

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని హెచ్ఎం మల్లేష్ ను ఏటిడిఓ కే నాగరాజు ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని సిద్దాపూర్ ఆశ్రమ పాఠశాలలో ఏటీడీవో నాగరాజు సందర్శించి పాఠశాలలోని పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు, మెనూ ప్రకారంగా నాణ్యతమైన భోజనాన్ని అందించాలని హెచ్ఎం మల్లేష్ ను ఆయన సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లోని డార్మెట్రీని కిచెన్ పరిసరాలను కలియ తిరుగుతూ పరిసరాలను పరిశీలించి.. పరిసరాలు శుభ్రంగా ఉండడంతో హెచ్ఎం మల్లేష్ ను అభినందించారు. తదనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ, విద్యార్థులతో మౌలిక వసతుల కల్పనా గురించి ఆరా తీశారు. విద్యార్థులు ఏటిడిఓకు మెనూ ప్రకారం భోజనం అందించడంతోపాటు హెచ్ఎం మల్లేష్ సార్ తమను అన్ని విధాలుగా మంచిగా చూసుకుంటున్నారని విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థులకు కాస్మోటిక్ అందుతున్నాయా లేదా అని అడగగా విద్యార్థులు అందుతున్నాయని వివరించారు. పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా ఏటిడిఓ పరిశీలించారు. విద్యార్థులు పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు హెచ్ఎం కు ఏ టి డి ఓ నాగరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ వెంట హెచ్ ఎం మల్లేష్ ఉపాధ్యాయులు బృందం తదితరులు ఉన్నారు

# విలేకరి ఔదార్యం తప్పిన ప్రాణాపాయం

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**
రోడ్డుపై ఉన్న గుంతను తప్పించబోయి మోటార్ పై బైక్ అదుపు తప్పి తలకు తీవ్రగాయంతో ఉన్న సుభాష్ (40) ఓ పత్రిక విలేఖరి బాలరాజ్ స్పందించి 108 రప్పించి మక్తల్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కై జిల్లా ఆస్పత్రిక తరలించడంతో ప్రాణాపాయ స్థితి నుండి బయట పడిన సంఘటన మంగళవారం రోజు మధ్యాహ్నం మక్తల్ పరిసరాల్లో కాటమిల్లు దగ్గర చోటు చేసుకుంది. ఉట్కూరు మండలం తిప్రాస్ పల్లి చెందిన సుబాష్ సైకిల్ మోటర్ పై మక్తల్కు వస్తుండగా కాటన్ మిల్లు దగ్గర రోడ్డు పై ఉన్న గుంతలను దప్పించ బోయి అదుపు తప్పి తలకు తీవ్రంగామైస్పృహలేక పోవడం గమనించిన విలేకరి బాలరాజ్ 108 కి ఫోన్ చేసి రప్పించి ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రధమ చికిత్స చేయించి పరిస్థితి విషమించిందని డాక్టర్ చెప్పడంతో మెరుగైన వైద్యంకై జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయడంతో ప్రాణాపాయం తప్పిందని డాక్టర్లు తెలిపారు.



# జిల్లాస్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో గౌతం చక్రి సెకండ్ బహుమతి.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గౌతం చక్రి జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో సెకండ్ బహుమతి సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి భాను ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల మార్గనిర్దేశం వల్లే ఇటువంటి ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు గౌతం చక్రి సాధించిన విజయాన్ని గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీలో పాల్గొని మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు

# పోలీసుల సూచనలు నిబంధనలు



**మునిపల్లి డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):-**
- డిశంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్ గా ఏర్పాట్ల చేయడానికి పోలీసు అనుమతి లేదు అని ఎస్ ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

ఎస్ ఐ రాజేష్ నాయక్ తెలిపిన నిబంధనల ప్రకారం

- ఉత్సవం జరుపుకునే వారు ఇండ్లలో కుటుంబ సభ్యులతో జరుపుకోవడం మంచి అలవాటు.
- టపాసులు, డీజే లు నిషేధం.
- మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు. రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.
- ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా0.
- న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.
- మైనర్లు వాహనాలు వాహనాలు ఇవ్వవద్దు.
- న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి.

# గొర్రెమేకలకు నట్టల నివారణ కార్యక్రమం

**రేవల్లి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**
కేశంపేట గ్రామంలో మంగళవారం నాడు గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పశుసంపద ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పశువులకు అవసరమైన మందులు వేసి చికిత్స అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాధేపల్లి రేవతి సురేష్ గౌడ్, నాగిరెడ్డి, నాగశేషయ్య, కపిల వేణు, బంకాల వెంకటయ్య, యం. వెంకటయ్యలతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పశుపాలకులకు ఎంతో ఉపయోగకరమని, పశువుల ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు ఆర్థికంగా లాభం చేకూరుతుందని వారు పేర్కొన్నారు.



# మూడు రోజుల్లో పెండింగ్ బ్యాంక్ గ్యారంటీలు సేకరించాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశాలు**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ఖరీఫ్ 2025%-%26 ధాన్యం సేకరణను మరింత వేగవంతం చేసి తక్షణంలో పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో ధాన్యం కొనుగోళ్లు, మిల్లింగ్ మరియు సి.ఎం.ఆర్ డెలివరీల పురోగతిని ఆయన పరిశీలించారు. మిల్లర్లకు అందజేసిన పాడికి సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్న బ్యాంక్ గ్యారంటీలను మూడు రోజుల్లోపే తప్పనిసరిగా సేకరించాలని డి.టి.లకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. రబీ 2024%-%25 సీజన్‌కు సంబంధించిన సి.ఎం.ఆర్ డెలివరీలపై సమీక్ష నిర్వహిస్తూ, మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా మిల్లులను రెండు షిఫ్టుల్లో నిర్వహించి డెలివరీలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 29 నాటికి జిల్లాలో 26,015 మంది రైతుల నుంచి 1,30,459 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించబడిందని తెలిపారు. మొత్తం రూ.312 కోట్ల మద్దతు ధరలో, 24,072 మంది రైతులకు రూ.295 కోట్లు ఇప్పటికే చెల్లించగా, మిగిలిన రూ.17 కోట్లు రెండు రోజుల్లో విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.బోనస్ చెల్లింపుల విషయమై మొత్తం రూ.36.24 కోట్లలో 7,971 మంది రైతులకు రూ.21.95 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. మిగిలిన రూ.14.29 కోట్లు త్వరలో విడుదల



కానున్నాయని, సంబంధిత వివరాలన్నీ రాష్ట్ర ప్రభుత్వ లాగిన్‌లో ఆన్‌లైన్ ద్వారా అప్లోడ్ చేయబడ్డాయని అధికారులు వివరించారు. ధాన్యం సేకరణ, సి.ఎం.ఆర్ డెలివరీ ప్రక్రియల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి గంప శ్రీనివాస్, డి.ఎం. రవి నాయక్, పౌర సరఫరాల డి.టి.లు పాల్గొన్నారు.

# చెన్నకేశవస్వామి గుడి చుట్టుముట్టు అపరిశుభ్రత

**-వైకుంఠఏకాదశిసందర్భంగా ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులకు ఇక్కట్లు**
**-పట్టించుకోని గుడి చైర్మన్ అర్చకులు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 30:**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామంలోని మంగళవారం రోజున వైకుంఠ ఏకాదశి సందర్భం గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంనందు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనానికి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయము ఉత్తర ద్వార దర్శనానికి పోవు భక్తులకు గుడికి వెళ్ళే దారిలో గడ్డి మొక్కలతో దారి అంతా ముసుక పోయింది బాట అపరిశుభ్రంగా ఉన్నందున భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గుడి చైర్మన్ అర్చకులు గుడి విషయంలో ఏమి స్పందించడం లేదని అర్చకులు వాపోతున్నారు.అయితే గ్రామ ప్రజలు గుడి చైర్మన్ పదవీకాలం అయిపోయిందా లేక ఇంకా ఉందా? ఉంటే ఎందుకు చైర్మన్ పట్టించుకోవడం లేదు అని ప్రజల నుంచి వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గుడి ధూప దీప నైవేద్యం గురించి గుడి చైర్మన్ చొరవ చూపి ఆలయం అభివృద్ధి కొరకై తోడ్పడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సబ్సిడీ వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**- వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్**

వెల్దండ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 30: వెల్దండ వ్యవసాయ శాఖ 50% సబ్సిడీ వరి విత్తనాలు తెలంగాణ సర్టిఫైడ్ సీడ్ ద్వారా %ఖచీవీ 1638-64 (25ఎస్త్రం ధ్శుస్త్ర%) 1200 సబ్సిడీ రైతుల 600 రూపాయలు మరియు %మీఖ-1010-124 ధ్శుస్త్రం% 1480 సబ్సిడీ రాయితీలో 740/- లకు ఇవ్వడం జరుగుతుంది. విత్తనాలు కావలసిన రైతులు1) పట్టా పాస్ బుక్ 2) ఆధార్ కార్డు3) బ్యాంక్ అకౌంట్ తీసుకొని వ్యవసాయ శాఖ వెల్దండ కార్యాలయంకు రావలసిందిగా వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ తెలిపారు.

# ప్రశాంత న్యూ ఇయర్‌కై పోలీసుల పిలుపు

**-నిబంధనలు వేడుకల్లో హద్దులు దాటితే ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు -చిన్నంబావి మండల ఎస్ ఐ. ఏ నాగరాజు హెచ్చరిక**

**చిన్నంబావి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**
డిసెంబర్ 31 అనేది ప్రతి సంవత్సరం వస్తుంది కానీ జీవితం కోల్పోతే మళ్ళీ రాదు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రజలకు న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నిబంధనలు అతికిమిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ఎస్సై ఏ నాగరాజు స్పష్టం చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో మండల ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా. బాధ్యతా యుతంగా నిర్వహించాలని సూచించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే ఆనందంగా జరుపుకోవాలని సూచించారు మద్యం సేమించి వాహనాలు నడపడం. ట్రిపుల్ రైడింగ్. రాష్ డ్రైవింగ్. రాంగ్ రూట్ డ్రైవింగ్. రోడ్లపై క్రాకర్స్ కాల్చడం. డ్రంక్ అండ్ డ్రైవ్. నిర్వహిస్తూ పోలీసు బంధవస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది నిబంధనలకు విరుద్ధంగా డీజేలు నిర్వహించినట్లు అయితే చట్టపరంగా కఠిన చర్యలు దాడులు. బెదిరింపులు. రోడ్లపై వెళుతున్న వారిని ఇబ్బందులకు గురి చేయడం వంటి చర్యలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే చర్యలు తీసుకుంటూమనీ స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రత్యేక




దృష్టి పెట్టాలని. అనవసరంగా బయటకు వెళ్లి సమస్యలు ఎదుర్కోకుండా చూసుకోవాలని కోరారు. మండల ప్రజలు అందరూ శాంతియుత వాతావరణం లో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించాలని ఎస్ఐ డిసెంబర్ 31 అనేది ప్రతి సంవత్సరం వస్తుంది కానీ జీవితం కోల్పోతే మళ్ళీ రాదు . కావున అందరూ గమనించగలరు ముఖ్యంగా యువత ఒకరోజు ఆనందం గురించి జీవితాన్ని ప్రాణంగా పెట్టకండి. సూచించారు.

# ఫుట్ బాల్ క్రీడాకారిని రేవతికి సన్మానం



**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన గొర్ల కాపరి గుజ్జ చంద్రయ్య, లింగమ్మ దంపతుల కుమార్తె గుజ్జ రేవతి సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 ఫుట్ బాల్ విభాగం లో ఉమ్మడి మహబూబునగర్ జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించి, తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి టోర్నమెంట్ లో పాల్గొని తెలంగాణ జట్టుకు ఎంపికయింది. 2026 జనవరి 23 నుండి 28 వరకు మణిపూర్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలికల ఫుట్ బాల్ టోర్నమెంట్లో తెలంగాణ జట్టులో తన ప్రతిభను కనబర్చ బోతుంది.గతంలో నిజామాబాద్, మహబూబునగర్, మంచిర్యాల మరియు సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టోర్నమెంట్ల లో మరియు ఖేలో ఇండియా టోర్నమెంట్లో పాల్గొన్ని ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రశంసలు పొందింది. మహాత్మ జ్యోతిరావు పూలే మహిళా జూనియర్ కళాశాల కల్వకుర్తి లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారిణి గుజ్జ రేవతి ని బొల్లారం గ్రామ సిపిఎం పార్టీ కన్వీనర్ ఏ.బాల గౌడ్, మండల నాయకులు వి. కృష్ణయ్య శాలువ తో సన్మానించి అభినందించారు. జాతీయ స్థాయిలో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి తెలంగాణ జట్టు ప్రథమ స్థానం సాధించడంలో తమ వంతు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), డివైఎఫ్ఐ యువజన సంఘాల ఆధ్వర్యంలో గుజ్జ రేవతి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వై. నాగరాజు మాట్లాడుతూ యువతి యువకులు చదువుల్లో ఆటల్లో మరియు వారు చేసే వృత్తులలో వారి యొక్క ప్రతిభను చూయించాలని కోరారు. మహిళా సంఘం నాయకురాలు అపర్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అదేవిధంగా గుజ్జ రేవతి కి ఎల్లవేళలా అండదండగా మహిళా సంఘం ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు రాణి, చిట్టెమ్మ, సుజాత, వసంత, వరలక్ష్మి,10వ వార్డ్ మెంబర్ సి. కవిత, మంగమ్మ, సిపిఎం పార్టీ నాయకులు ఎం.వెంకటస్వామి, వి.తిరుపతయ్య,ప్రజానాట్యమండలి వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. శివ, 7వ వార్డు మెంబర్ కే. కురుమయ్య, కుందేళ్ళ రామకృష్ణ,వడ్ల రాముడు, వై. నారాయణ, గుజ్జ రామకృష్ణ, ఎం. వెంకటయ్య, గనమోని వెంకటయ్య, వంక రవి, కత్తెకుర్మయ్య ,గనమోని శివ, లింగం, డివైఎఫ్ఐ నాయకులు మధు,సురేష్, సుబ్బన్న మహేష్, క్రాంతి, కే. శ్రీకాంత్ వినోద్ , చరణ్ ,కుందేళ్ళ శివ, వంక కుర్మయ్య ,రేణుక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

-రద్దీ ప్రాంతాలలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టాలి
-జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్







**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 30ప్రజా జ్యోతి**

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగజరుపుకోవాలని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జిల్లాప్రజలకు పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాలతో నూతన సంవత్సరవేడుకల సందర్భంగా జిల్లాలోని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలైన బస్టాండ్,దేవాలయాలు,ప్రార్థన మందిరాలు వట్టెం టెంపుల్,పాలెం టెంపుల్ జిల్లాకేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ తదితర అన్ని ప్రాంతాల్లో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలుచోటు చేసుకోకుండా ముందస్తు చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా బాంబ్ డిస్పోసల్ టీంతో విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగిందని అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు.డిసెంబర్ 31 అర్ధరాత్రి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని,ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయ,ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ తెలిపారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

-ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు ఇంటర్ పరీక్షలు
-జిల్లా అదనపు కలెక్టర్ పి.అమరేందర్





**నాగర్ కర్నూల్ :డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్‌వార్షిక పరీక్షలను సజావుగా,ప్రశాంతంగా జరిగేలాఅన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.అమరేందర్అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఇంటర్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలనిజిల్లాలో పరీక్షల నిర్వహణకు 34 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందిని,పరీక్షలు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00వరకుజరుగుతాయని,ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 13,547 మంది హాజరు కానున్నారని,అందులో ప్రథమ సంవత్సరం పరీక్షలకు 6,879,రెండవసంవత్సరం పరీక్షలకు 6668 మంది విద్యార్థులు హాజరు కానున్నారని అన్నారు.ప్రశ్నపత్రాల స్టోరేజ్ పాయింట్లును ఏర్పాట్లు,ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్లను సిట్టింగ్ స్క్వాడ్ టీమ్లను ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరయ్యేలా పరీక్ష సమయానికి అనువుగా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని,పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మందులతో ఏఎన్ఎంలు
పరీక్ష కేంద్రాలవద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని పరీక్షా కేంద్రాల పరిసరాల్లో144 సెక్షన్ అమలు చేయాలని,అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధించాలని,రవాణా,పోలీస్,విద్యుత్అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలుసజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలనిఅన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్న భక్తులు

**కొల్లాపూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

పట్టణ కేంద్రం బండాయగుట్ట నందువెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా స్వామివారి దర్శనం కొరకు అధిక సంఖ్యలో భక్తులు.వైకుంఠ ఏకాదశి రోజున వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్న నమ్మకం ఇక్కడ ఉన్న భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపైన సమాజం పైన భక్తులపైన పాడిపంటలను చల్లగా చూడయ్యా స్వామి అని మొక్కుకుంటున్న భక్తులు అనంతరం ఆలయ అర్చకులు స్వామివారికి హారతి ఇచ్చిన తమ్మల్యాన్ని భక్తులు ఆశీర్వాదనాలు అందుకుంటున్నారు మరియు తీర్థ ప్రసాదాలు భక్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు.



## సమస్యలు వస్తే స్పందించిన వెంటనే చిన్నమారూర్ గ్రామానికి ఆశాకిరణం సర్పంచ్ మద్దూరి శంకర్



**చిన్నంబావి డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం చిన్నమారూర్ గ్రామపంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారంలో నూతన గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ ప్రత్యేక గుర్తింపు పొందు తున్నారు.గ్రామంలో చిన్న సమస్య అయినా తన బాధ్యతగా భావించి వెంటనే చర్యలు తీసుకోవడమే తన పాలన విధానంగా కొనసాగిస్తున్నారు.ప్రజల నమ్మకానికి ప్రతీకగా మారిన సర్పంచ్, సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో పాటు వేగవంతమైన నిర్ణయాలతో గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు.ఇటీవల చెన్నకేశవుల స్వామి ఆలయం సమీపంలోని బోరు చెడిపోవడంతో గ్రామ ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ మద్దూరి శంకర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్రతో కలిసి బోరు మోటర్‌ను తొలగించి పరిశీలించించారు.మెకానిక్ తనిఖీలో మోటర్ పూర్తిగా కాలిపోయి పనికిరాని స్థితిలో ఉందని తేలడంతో, అదే స్థలంలో కొత్త మోటర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో నీటి సరఫరా పునరుద్ధరించబడింది. తక్షణ చర్యలతో ప్రజలకు మళ్లీ తాగునీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, గ్రామ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పనులను వెంటనే చేపడతాం

గ్రామ సమస్యలపై జరిగినప్రత్యేక సమావేశంలో
గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి

తక్షణమే గ్రామములోని సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకు ఉంటామని నర్వ గ్రామ సర్పంచ్ తీలేటి హనుమంత రెడ్డి తెలిపారు, గ్రామపంచాయతీ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామ అభివృద్ధి పనులపై సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన తొలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా గ్రామస్తులకు అవకాశం ఇవ్వగా వాడల్లోని ప్రజలంతా వారి వారి సమస్యలను వేదికలో తెలియజేయడం జరిగింది అనంతరం గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు కోరిన విధంగా గ్రామంలోని అన్ని వాడలలో ముందుగా పాత ఇండ్ల స్థలాలలో ముళ్ల పోదలను తొలగించి శుభ్రత పరిశుభ్రత తో పాటు వారి స్థలాలను వారికి చూపిస్తూ ఎవరి స్థలాన్ని వారు శుభ్రతగా ఉంచుకొని భద్రపరచుకోవాలని తెలిపారు, గ్రామంలోని ప్రధాన సమస్య పందుల సమస్య తక్షణమే పందులను గ్రామము చివరలోని పందులను కొని అక్కడ వాటి స్థావరం ఏర్పాటు చేసుకోవాలని ఉరవందుల యజమానులకు ఆదేశించారు గ్రామంలోని పందులు స్వరాభిహారం చేయడం వలన ఆయా వాడలలో ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని చిన్నారులను సైతం పలుమార్లు దాడి చేసి కరవడం జరిగిందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు, అదేవిధంగా గ్రామ చివరలోనే ఉన్న వారి పొలాల్లో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఈ పందులను పందుల యజమానులు వాటిని భద్రపరచుకొని ఊరిచివరలో ఉంచుకొని పెంచుకోవాలని ఆదేశించారు లేనిపక్షంలో 15 రోజుల్లో గ్రామపంచాయతీ తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు, ఈ సమావేశంలో ఉప సర్పంచ్ దండు అజయ్, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# పత్తి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్






**నాగర్ కర్నూల్:30 డిసెంబర్ ప్రజా జ్యోతి**

జిల్లాలో వరి,పత్తి,మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో పౌరసరఫరాలు,మార్కెటింగ్,ఐకేపి, సహకార శాఖల అధికారులలతో సమావేశాన్ని నిర్వహించి వరి ధాన్యం,పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లు పై సమీక్షించి ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు,తేమ శాతం ఉన్న ధాన్యం కాంటా వేయాలని,ధాన్యం కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలని మిల్లర్లు వచ్చిన ధాన్యమును వెంటనే దిగుమతి చేసుకొని ఓపిఎంఎస్ లో అంగీకరిస్తేనే రైతులకు మద్దతు ధర విడుదల చేయడానికి వీలు ఉంటుంది కాబట్టి మిల్లర్లు చర్యలు తీసుకోవాలని,కొనుగోళ్లలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.అనంతరం పత్తి కొనుగోళ్లపై సమీక్షిస్తూ,పత్తి 7 క్వింటాళ్ల పై దిగుబడి ఉంటే రైతు వ్యవసాయ విస్తరణ అధికారి ధృవీకరించిన ధ్రువ పత్రంతో కొనుగోలుచేయాలని,మొక్క జొన్న కొనుగోళ్ల పై సమీక్షించి వేగంగా కొనుగోళ్ళు చేయాలన్నారు.సంబంధిత శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహారావు, పౌరసరఫరాల సంస్థ డి.ఎం.రాజేందర్,జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,జిల్లాసహకార అధికారి,డిఆర్డీఓ చిన్న ఓబులేసు, మార్కెటింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల ప్రచారాల కోసం ఎల్ఈడిటీవీ సెంటర్లో ఏర్పాటు



**కొల్లాపూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

పట్టణ వ్యాపార స్తుల కోసం శుభకార్యాలకు ఎల్ఈడిటీవీ స్క్రీన్ ద్వారా ప్రచారం చేసేందుకు ఎస్వీ సౌండ్స్ డెకరేషన్ వారు మంగళవారం ఎన్టీఆర్ చౌరస్తాలో పురపాలక సంఘం కాంప్లెక్స్ పై ఏర్పాటుచేశారు.ఏర్పాటుచేసిన పి వెంకటేష్ సత్తి బ్రదర్స్ మాట్లాడుతూ. జన్మదిన కళ్యాణం ప్రభుత్వ వ్యాపార రాజకీయ ప్రకటనలకు కార్యక్రమాలకు ఎల్ఈడి పెద్ద టీవీ ద్వారా ప్రచారం చేసుకోవచ్చుని తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటు డీజే సౌండ్ సెట్టింగ్ స్టాండ్ సెట్టింగ్ డెకరేషన్ సెట్టింగ్ మిత్రులు ఉన్నారు.

# గూడెం గ్రామంలో స్మశాన వాటికలో బోర్ వేయించిన సర్పంచ్

### -ఎన్నికల హామీని నిలబెట్టుకున్న నూతన సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి





**చిన్నంబావి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో నూతన సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసి ప్రజల ప్రశంసలు పొందారు.గ్రామంలోని యాదవుల స్మశాన వాటిక వద్ద నీలబోరు వేయించగా, బోరులో ఒకటిన్నర ఇంచుల మేర నీరు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.స్మశాన వాటికలో నీటి సదుపాయం లేక అంత్యక్రియల అనంతరం దానం, సంస్కారాలు పూర్తి చేసిన తర్వాత చేతులు,కాళ్లు కడుక్కోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని యాదవ సోదరులు పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రోజే శాశ్వత పరిష్కారం చూపారు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు.అదేవిధంగా సర్పంచ్ గ్రామంలోని వీధుల గుండా తిరిగి ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.సైడ్ డ్రైనేజీలు, వీధి దీపాల సమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అన్ని సమస్యలను ఒకేసారి పరిష్కరించడం సాధ్యం కాకపోయినా,దశలవారీగా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని సర్పంచ్ ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 4 వార్డు కురువ వెంకటస్వామి, ఐదవ వార్డు సభ్యులు గుంది పర్ల బాలకృష్ణ, గుంది పర్ల శివుడు, దయపు శివుడు, బత్తుల నారాయణ, పెద్ద నరసింహ, మద్దూరి శ్రీను వాసులు. బత్తుల శేఖర్, అంబయ్య గారి బిచ్చన్న, మద్దూరి కురుమయ్య, రాఘవేంద్ర శెట్టి, బాయి గడ్డ గోపాల్, పోచమోని శాంతయ్య, చట్టమోని రామకృష్ణ, పి. బాలకృష్ణ, సింగోటం బాలస్వామి, భాస్కర్, బీరయ్య, శేర్‌పల్లి వెంకటస్వామి, మార్కం మల్లయ్య, ఎం. ప్రవీణ్, ఆర్. శేఖర్, చట్టమోని నరసింహ, మద్దూరి నాగశేషి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కొమ్మ పరమేష్ భార్య పార్వతి వయసు 35 సంవత్సరాలు సోమవారం ఉదయం అదృశ్యమైందని భర్త కొమ్మ పరమేష్ తెలిపారు ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు పార్వతికి కొంతకాలంగా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని భర్త తెలిపారు బంధువులు పరిచయస్తుల వద్ద ఆరా తీసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లభించలేదని వారు అన్నారు ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేశామని అన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణి అన్నారు పార్వతి ఆచూకీ ఎవరైనా తెలిసినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని అన్నారు

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### - ప్రత్యేక పూజలు గావించిన మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు

**అచ్చంపేట డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలోని వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా లింగాల్ రోడ్డు లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఆలయం వద్దసందర్శించి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులకు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసిన కౌన్సిలర్ గోపిశెట్టి శివకు చైర్మన్ అభినందించారు. ఈ పూజా కార్యక్రమంలో చైర్మన్ తో పాటు యాదయ్య కొండూరు శేఖర్ దంపతులు, ప్రదీప్, కౌన్సిలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# ఆర్ఐగా విజయభాస్కర్

### -పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 30:**

జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ విభాగంలో మరో విశేష పరిణామం చోటుచేసుకుంది.జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ ఎస్సై విజయభాస్కర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు నీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ విజయభాస్కర్‌కు స్టార్లు తొడిగి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి కేవలం గౌరవం మాత్రమే కాదు బాధ్యతను మరింత పెంచే ఘట్టం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి అని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విజయభాస్కర్ జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఆర్ఎస్ఐగా దాదాపు ఏడు సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించారని తెలిపారు అందులో నాలుగు సంవత్సరాలు గద్వాల ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ నియంత్రణ రహదారి భద్రత ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ వ్యవస్థ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు.అదేవిధంగా మూడు సంవత్సరాలు జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తూసమన్వయంలో తనదైన ముద్ర వేశారని తెలిపారు. తదుపరి నారాయణపేట జిల్లాకు బదిలీపై వెళ్తున్న విజయభాస్కర్ గద్వాల జిల్లాలో అందించిన సేవలను ఎస్పీ ప్రత్యేకంగా కొనియాడుతూ కొత్త జిల్లాలోనూ ఇదే నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరేందర్ రావు, ఆర్.ఐ.వెంకటేష్ పాల్గొని అభినందనలు తెలిపారు.



# సైన్స్‌తోనే సమాజాభివృద్ధి

**-డి.ఇ.ఓ రమేష్ కుమార్**









**నాగర్ కర్నూల్: డిసెంబర్ 30ప్రజా జ్యోతి**

ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాలు గ్రామీణ స్థాయి విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినప్పుడే మరింతగా అభివృద్ధి సాధ్యపడుతుందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ మంగళవారం ముగిసింది.ఈ ఎగ్జిబిషన్లో ఇన్‌స్పైర్ అవార్డ్స్ సంబంధించి 93 ప్రాజెక్టులు ప్రదర్శించగా,అందులో నుంచి 7 ప్రాజెక్టులు, జే.ఎన్.ఎన్.ఎస్.ఎమ్ ఈ ఈ కు సంబంధించి 17 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.ముగింపు వేడుకలకు డిఇఓ రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా శాస్త్ర సాంకేతిక ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు కుటుంబాలకు బాసటగా నిలవాలని,చదువుపై కసి పెంచుకున్నప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని విద్యార్థులు తమకు ఇష్టమైన విషయంలో శ్రద్ధచూపాలని, అన్ని సబ్జెక్టుల్లో రాణించేందుకు ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని సూచించారు.జిల్లాలో సైన్స్ అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు.సైన్స్‌ఫెయిర్ అత్యంత ఘనంగా జరిగేలా కృషి చేసిన ఉపాధ్యాయ సంఘాలకు కమిటీ సభ్యులకు డిఈవో తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన గైడ్ ఉపాధ్యాయులకు,విద్యార్థులకు మెమొంటోలు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు,నోడల్ అధికారి కురుమయ్య,వెంకటేశ్వర్లు,నూరుద్దీన్ ,షర్ఫుద్దీన్, కిరణ్ కుమార్,నాగేశ్వరరావు,కమిటీ సభ్యులు, మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గూడెం గ్రామంలో విద్యుత్ ఏఈ అప్పలనాయుడు సందర్శించారు



**చిన్నంబావి,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని గూడెం గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ అప్పలనాయుడు తన సిబ్బందితో కలిసి మంగళవారం సందర్శించారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో నేరుగా మమేకమై విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలపై వివరాలు సేకరించి, బకాయిలు ఉన్న వినియోగదారులు వెంటనే బిల్లులు చెల్లించాలని సూచించారు.అలాగే గ్రామంలోని వీధిలైట్లను పరిశీలించి, పనిచేయని లైట్లను గుర్తించారు.గ్రామంలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఏఈ అప్పలనాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐ శ్రీను, రాజు, జేఎల్ఎం శ్రీను, ఏఎల్ఎం, అలాగే పలువురు గ్రామస్తులు పాల్గొని తమ సమస్యలను అధికారులకు వివరించారు.

## ఆసుపత్రికి తరలిస్తుండగా అంబులెన్స్‌లోనే ప్రసవం

నాగర్ కర్నూల్ :30 డిసెంబర్ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని పెద్ద కొత్తపల్లి మండలం చిన్న కార్పాముల గ్రామానికి చెందిన మంజుల అనే గర్భిణీ మహిళ మంగళవారం మధ్యాహ్నం 3 గం: సమయంలో తీవ్రమైన పురిటి నొప్పులతో బాధ పడుతుండగా 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నాయనపల్లి మైసమ్మ సమీపంలో నొప్పులు కావడంతో అంబులెన్స్‌లోనే డాక్టర్.శివ కాన్పు జరపగా మగశిశువు జన్మించింది.ధైర్యం నింపి సహకరించిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు.



## పెద్ద దగడలో వైభవంగా వైకుంఠ ఏకాదశి కళ్యాణ మహోత్సవం





చిన్నంబావి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో శ్రీ పద్మావతి సామేత తిరుమలనాథ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ పూజారి నరేష్ కుమార్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వామివారిని పుష్పాలతో, ప్రత్యేక అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేసి నూతన వస్త్రాలతో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో స్వామివారి కళ్యాణం భక్తిశ్రద్ధలతో సాగింది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. భక్తులు భజన, కీర్తనలతో స్వామివారిని స్తుతిస్తూ కార్యక్రమాన్ని మరింత శోభాయమానంగా నిర్వహించారు. ఈ పురాతన ఆలయంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయ కళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ ఉడతాల భాస్కర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన జన సందోహం పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.